RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 81 | పేజీలు : 4 | మంగళవారం 22 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## న్యూయార్క్‌లో ఐరాస సమావేశానికి ఇరాన్ అధ్యక్షుడు

- అమెరికా ఆంక్షల వలయం
- ఐక్యరాజ్యసమితి సమావేశానికి న్యూయార్క్ వెళ్లిన ఇరాన్ అధ్యక్షుడు
- పెజేష్కియాన్ కదలికలపై అమెరికా ప్రభుత్వం కఠిన ఆంక్షలు
- హోటల్, ఐక్యరాజ్య సమితి కార్యాలయం మధ్య తప్ప ఎక్కడికీ వెళ్లడానికి వీల్లేదు

# రాష్ట్ర మున్సిపల్ చరిత్రలో సువర్ణాధ్యాయం



- ఏపీలో రూ.11,359 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేసేలా కార్యక్రమాన్ని చేపట్టిన మున్సిపల్ శాఖ మంత్రి, అధికారులకు అభినందనలు
- రెండేళ్లపాటు సంక్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని అభివృద్ధి దిశగా పాలన కొనసాగిస్తున్నాం.

**కుప్పం**

రాష్ట్రవ్యాప్తంగా 123 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. కుప్పం నియోజకవర్గం కడపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. "రాష్ట్ర మున్సిపల్ చరిత్రలో ఇవాళ సువర్ణాధ్యాయం. పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేసేలా కార్యక్రమాన్ని చేపట్టిన మున్సిపల్ శాఖ మంత్రి, అధికారులకు అభినందనలు. రెండేళ్లపాటు సంక్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొని అభివృద్ధి దిశగా పాలన కొనసాగిస్తున్నాం. ఇవాళ పట్టణ ప్రాంతాల్లో రూ.11,359 కోట్ల విలువైన పనులకు - మిగతా3లో



## పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ

- నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామన్న పవన్
- చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకున్న పవన్ కల్యాణ్
- కొత్తగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను పరిశీలించిన పవన్
- నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

**కాకినాడ**

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతో పాటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూ.1,500 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా - మిగతా3లో



## డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం

- వైసీపీకి మంత్రి నారా లోకేశ్ సవాల్
- ఎక్కడున్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరిక
- తనపై కోపం ఉంటే నేరుగా తేల్చుకోవాలని సవాల్
- డీఎస్సీ, ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై చర్చకు సిద్ధమని వెల్లడి
- 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్న లోకేశ్
- కార్యకర్తల కోసం ప్రమాద బీమా, రూ.175 కోట్ల సాయం

**అమరావతి**

ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీలోనే కాదు.. అండమాన్, ఆస్ట్రేలియాలో ఉన్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరించారు. తనపై కోపం ఉంటే నేరుగా తనతో తేల్చుకోవాలని అన్నారు. డేట్, టైమ్ ఫిక్స్ చేసుకుని మాట్లాడుకుందామని చెప్పారు. డీఎస్సీతో పాటు ఏపీపీఎస్సీ, కల్తీ - మిగతా3లో



## ఆర్థిక వృద్ధిలో భారత్ జోరు

- వచ్చే ఏడాదిపై వరల్డ్ ఎకనామిక్ ఫోరం కీలక అంచనా
- ఎఫ్‌వై27లో భారత్ జీడీపీ వృద్ధి అంచనా 6.7 శాతం
- దేశీయ డిమాండ్ వృద్ధికి ప్రధాన కారణంగా డబ్ల్యూఈఎఫ్ అంచనా
- 74 శాతం మంది ఎకనామిస్టులు బలమైన వృద్ధిని అంచనా
- ఐదు శాతానికి తగ్గిన ఆగస్టు నిరుద్యోగిత రేటు
- 4.8 శాతానికి చేరిన ఆగస్టు ద్రవ్యోల్బణం

## నీటి విషయంలో తెలంగాణను ముంచింది బీఆర్ఎస్ కాదా?

- జూరాల డ్యామ్ వద్ద బీఆర్ఎస్ చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదు
- "ప్రస్తుతం నీరు ఎంత అందుబాటులో ఉంది?
- తాగునీటి అవసరాల కోసం ఎంత నీరు అవసరమో తెలుసా?
- రైతులకు మేలు జరగాలనే ఉద్దేశం బీఆర్ఎస్ నేతలకు లేదు.
- 811 టీఎంసీల్లో 299 టీఎంసీలు సరిపోతాయని నాడు మీరు చెప్పలేదా?
- మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్**

బీఆర్ఎస్ నేతలు అవకాశవాద రాజకీయాలు చేస్తున్నారని, కావాలనే రైతులను రెచ్చగొడుతున్నారని మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆక్షేపించారు. మంగళవారం వారు మీడియాతో మాట్లాడుతూ.. నీళ్ల కోసం కర్ణాటక ప్రభుత్వంతో చర్చిస్తున్నామని చెప్పారు. జూరాల డ్యామ్ వద్ద బీఆర్ఎస్ చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదని మంత్రి వాకిటి మండిపడ్డారు. "ప్రస్తుతం నీరు ఎంత అందుబాటులో ఉంది? తాగునీటి అవసరాల కోసం ఎంత నీరు అవసరమో తెలుసా? రైతులకు మేలు జరగాలనే ఉద్దేశం బీఆర్ఎస్ నేతలకు లేదు. 811 టీఎంసీల్లో 299 టీఎంసీలు సరిపోతాయని నాడు మీరు చెప్పలేదా? నీటి విషయంలో రాష్ట్రాన్ని ముంచింది - మిగతా3లో

## ఎన్నికల వెంట ఎన్నికలు!



- తాజాగా ఖైరతాబాద్ ఉపఎన్నిక అంశం దీనికి తోడైంది
- నగర రాజకీయాలకు వరుస ఎన్నికలు పరీక్షలుగా మారనున్నాయి.
- హైదరాబాద్ నగర పాలక సంస్థల (జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ)ఎన్నికలపై ఉత్కంఠ
- ఖైరతాబాద్‌తో మొదలై.. ఎమ్మెల్సీ మీదుగా మూడు కార్పొరేషన్ల ఎన్నికల దాకా వచ్చే సంవత్సరమంతా రాజకీయ వేడి..సెగలు రేపనుంది

**హైదరాబాద్**

గ్రేటర్ హైదరాబాద్ రాజకీయాల్లో ఒక్కసారిగా ఎన్నికల వేడి పెరిగింది. ఇప్పటివరకు హైదరాబాద్ నగర పాలక సంస్థల (జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ)ఎన్నికలపై ఉత్కంఠ నెలకొనగా, తాజాగా ఖైరతాబాద్ ఉపఎన్నిక అంశం దీనికి తోడైంది. నగర రాజకీయాలకు వరుస ఎన్నికలు పరీక్షలుగా మారనున్నాయి. ఖైరతాబాద్‌తో మొదలై.. ఎమ్మెల్సీ మీదుగా మూడు కార్పొరేషన్ల ఎన్నికల దాకా వచ్చే సంవత్సరమంతా రాజకీయ వేడి..సెగలు రేపనుంది. ఎమ్మెల్యేగా దానం నాగేందర్ అనర్హతతో ఖైరతాబాద్ ఉపఎన్నిక జరుగనుండగా (ప్రస్తుత పరిస్థితిని బట్టి) 2027 మార్చిలోగా హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరుగనుంది. దీనికి సంబంధించిన ఓటర్ల జాబితా ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది. మరోవైపు జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీల ఎన్నికలు - మిగతా3లో



## తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన

- పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక
- బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం
- తెలంగాణలో రెండ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు
- ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు అంచనా

## ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి ఘోర ప్రమాదంపై రేవంత్ దిగ్భ్రాంతి



- ఆసుపత్రిలో ఏసీ పేలి ఇద్దరు చిన్నారుల మృతి
- అత్యంత బాధాకరమన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశం

మంగళవారం 22 సెప్టెంబర్ 2026

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

## పుట్టపర్తి ఎయిర్ పోర్ట్‌లో... లోకేష్‌తో జేఎల్ మురళి

**...మంత్రి నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలికిన అనంత అర్బన్ బ్యాంక్ చైర్మన్.**

**పుట్టపర్తి: సెప్టెంబర్ 22 సీమ వార్త సాయంత్రం.**



శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గ పర్యటనలో భాగంగా పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి, యువనేత నారా లోకేష్ ని అర్బన్ బ్యాంక్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డా. జె.ఎల్. మురళీధర్ మర్యాద పూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం జిల్లాలోని రాజకీయ, అభివృద్ధి అంశాలతో పాటు ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలపై మర్యాదపూర్వకంగా చర్చించారు



## నేను చెప్తున్నా.... లోకల్ వార్ వన్ సైడ్..!!

నా వాళ్ళ జోలికి ఎవరైన వస్తే... దబిడి దిబిడే.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 94శాతం కంటే ఎక్కువ గెలవాలి

మా ఉపాధ్యాయుల జోలికొస్తే.. దబిడి దిబిడే!

డీఎస్సీపై చర్చకు నేను సిద్ధం..జగన్ రెడ్డి సిద్ధమా?

నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు పోరాడిన వ్యక్తి పరిటాల రవి

స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాలను ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నా

పాదయాత్రలో నాతో నడిచిన వారిని గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా

రాప్తాడులో స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల రవి విగ్రహాల ఆవిష్కరణ సభలో మంత్రి లోకేష్.

పాల్గొన్న... మంత్రి సవితమ్మ, ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, సింధూర రెడ్డి, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.











## తాడిపత్రి రూపు రేఖలకు రేఖలు..!!


తాడిపత్రికి మహర్దశ.. రూ.39 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం!

39 కోట్ల హెచ్ఎయం ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్

సీఎం చంద్రబాబు వర్చువల్ ప్రారంభం..

తాడిపత్రి రూపురేఖలు మారబోతున్నాయి


ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి




## స్పీడ్ వర్క్‌తో ఇంటింటికి నాలా..!!

....ఇంటింటికీ కుళాయి పనులు శరవేగంగా సాగుతున్నాయి.

కళ్యాణదుర్గం అభివృద్ధికి భారీగా నిధులు తీసుకొస్తున్నాం: ఎమ్మెల్యే అమిలినేని




**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 22, సీమవార్త సాయంకాలం:**

కళ్యాణదుర్గం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించేందుకు రూ.179 కోట్లతో చేపట్టిన ఇంటింటికీ కుళాయి పథకం పనులు శరవేగంగా కొనసాగు తున్నాయని చెప్పారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి హైబ్రిడ్ యాన్యూటీ మోడల్ ద్వారా రూ.200.87 కోట్లతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యానగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందడానికి మరో 5 నుంచి 10 ఏళ్ల సమయం పట్టే అవకాశం ఉందని, అభివృద్ధి పనులను దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. పట్టణంలో రహదారుల అభివృద్ధికి రూ.19 కోట్లతో 8.5 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు రూ.2.40 కోట్లతో ఆధునిక మున్సిపల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణానికి సమీపంలో మరో రెండు పార్కుల నిర్మాణానికి రూ.1.40 కోట్లు - మిగతా3లో

సీమ వార్త సాయంకాలం

మంగళవారం 22
సెప్టెంబర్ 2026

# నేను చెప్తున్నా.... లోకల్ వార్ వన్ సైడ్..!!

**రాప్తాడు: సెప్టెంబర్ 22 సీమ వార్త సాయంత్రం.**

మా ఉపాధ్యాయుల జోలికొస్తే.. దబిడి దిబిడే. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు. డీఎస్సీపై చర్చకు నేను సిద్ధం. జగన్ రెడ్డి సిద్ధమా అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మరోసారి సవాల్ చేశారు. అనంతపురం జిల్లా రాప్తాడు కూడలిలో ఏర్పాటుచేసిన స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు, మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత స్వర్గీయ పరిటాల రవీంద్ర విగ్రహాలను మంత్రి లోకేష్ ఆవిష్కరించారు. ముందుగా భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... ఈ రోజు మనం వేదికపై ఉన్నామంటే కారణం వేదిక కింద ఉన్న టీడీపీ కార్యకర్తల త్యాగం వల్లే. ఈ రోజు నేను స్వర్గీయ ఎన్టీఆర్ మనవడిగా, సీఎం చంద్రబాబు గారి తనయుడిగా, బాలయ్య మావయ్య అల్లుడిగా రాలేదు. ఎత్తిన పసుపు జెండా దించకుండా, మడమ తిప్పకుండా, టీడీపీకి కాపలాకాసిన కార్యకర్తగా ఇక్కడకు వచ్చాను. అన్న ఎన్టీఆర్ గారు ఏ ముహూర్తంలో పార్టీని స్థాపించారో తెలియదు. నాకు అక్కతమ్ముళ్లు, అన్నాచెల్లెళ్లు లేరు, కానీ కోటి మంది కుటుంబ సభ్యులను ఇచ్చారు. మీ పౌరుషమే వేరు. అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చారు. రాజకీయాల్లో, సినిమాల్లో స్వర్గీయ ఎన్టీఆర్ గారి స్టైలే వేరు. ఆనాడు యువగళంలో దారిపొడవునా ప్రజలు నాకు నీరాజనాలు పలికారు. పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ఆనాటి సంబరం మళ్లీ ఈనాడు చూస్తున్నా.

### నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు పోరాడిన వ్యక్తి పరిటాల రవి

నేను కూడా అన్న ఎన్టీఆర్ సీఎం అయిన తర్వాతనే పుట్టా. రూ.2కే కిలో బియ్యం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్, పట్వారీ వ్యవస్థ రద్దు వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎన్టీఆర్ గారు చేపట్టారు. ఈ రోజు మనందరం అన్న ఎన్టీఆర్ గారి వారసులం. ఈ రోజు మనం ఎక్కడికి వెళ్లినా గర్వంగా చెప్పుకోవచ్చు.. నా పార్టీ తెలుగుదేశం, నా పార్టీ, నా అజెండా అన్న ఎన్టీఆర్ అని. చంద్రబాబు గారు మొదటిసారి ముఖ్యమంత్రి అయినా అభివృద్ధి, సంక్షేమం చేశారు. పరిటాల రవి గారు కూడా ఎమ్మెల్యేగా, మంత్రిగా అనేక పనులు చేశారు. మన పార్టీ అధికారంలోకి రాకముందు రాయలసీమలో మహిళలు బయట తిరగాలంటే బయపడే పరిస్థితి. దానికి ఫుల్ స్టాప్ పెట్టిన నాయకుడు మన పరిటాల రవీంద్ర గారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం జీవితాంతం పనిచేశారు. ఆనాడు వందలాది మంది మన కార్యకర్తలను హత్య చేశారు. అయినా పరిటాల రవి గారు ఏనాడు భయపడలేదు. పార్టీ సమావేశానికి వెళ్తే చంపేశారు. అయినా ఆ కుటుంబం వెనక్కి తగ్గలేదు. పరిటాల సునీతమ్మ ముందుకు వచ్చారు. అసెంబ్లీలో బయపెట్టినా ఆమె భయపడలేదు. పార్టీని ముందుకు తీసుకెళ్లారు. ఇప్పుడు పరిటాల శ్రీరామ్ ని కూడా పార్టీకి అంకితం చేశారు.

### ఫైటర్ జెట్ తయారీ ఏఎంసీఏ ప్రాజెక్ట్ ను అనంత గడ్డకు తీసుకువచ్చాం

రాప్తాడు ప్రజలు చాలా మంచివారు. ప్రజలను కలిసినప్పుడు ఇప్పుడు ఎవరూ నా చేతులను గీరలేదు. ధర్మవరంలో అయితే మొత్తం గీరేశారు. కార్యకర్తలు, నాయకులు 2019-24 మధ్య పడిన కష్టాలను గుర్తుచేసుకోవాలి. జీవో 1 ద్వారా యువగళం పాదయాత్రను అడ్డుకోవాలని చూశారు. స్టూల్, మైక్ లాక్కున్నారు. అయినా ఎక్కడా తగ్గలేదు. వేదిక ముందున్న నాయకులు, కార్యకర్తల ప్రోత్సాహంతో ఆనాడు ఉమ్మడి అనంతపురం జిల్లాలో యువగళం పాదయాత్ర చేశా. ఇక్కడి ప్రజల కష్టాలను చూశా. అందుకే దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫైటర్ జెట్ లు తయారుచేసే ఏఎంసీఏ ప్రాజెక్ట్ ను మన అనంతపురం గడ్డకు తీసుకువచ్చా. సాగు, తాగునీరు, పరిశ్రమలను తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ప్రత్యేకంగా నాపై బాధ్యత ఉంది. ఎందుకంటే అన్న ఎన్టీఆర్ ను, హరి మావయ్య, బాలయ్య మామను గెలిపించి శాసనసభకు పంపించిన అద్భుతమైన నేల ఇది. తాగునీరు, సాగునీరు అందిస్తాం.

### కలిసికట్టుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. ఎన్నికలు.. ఎన్నికలే.. తగ్గేదేలే. కష్టపడాలి, పనిచేయాలి. మనది పెద్ద కుటుంబం. కోటి ఆరు లక్షల మంది సభ్యులు ఉన్నారు. మన కుటుంబం పెద్దదైంది. ఇప్పుడు పవనన్న కూడా మన కుటుంబ సభ్యుడు అయ్యారు. బీజేపీ కూడా మన కుటుంబంలో చేరింది. మూడు పార్టీలు ఏపీని ముందుకు తీసుకెళ్తున్నాయి. సమస్యలు ఏవైనా ఉంటే నాలుగు గోడల మధ్య కూర్చొని పరిష్కరించుకుందాం. నిర్ణయం తీసుకున్న తర్వాత దానికి అందరూ కట్టుబడి ఉండాలి. కష్టపడి పనిచేసే వారిని గుర్తించి గౌరవిస్తాం. మన రాష్ట్రాన్ని మనందరం కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. మూడు పార్టీలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది.

### మా ఉపాధ్యాయుల జోలికొస్తే.. దబిడి దిబిడే!

గొడ్డలితో బతికినవాళ్లు గొడ్డలితోనే పోతారు. పాఠాలు చెప్పే టీచర్లపై ఎలా దాడి చేశారో చూశాం. అయ్యా జగన్.. ఎందుకు మా ఉపాధ్యాయులంటే నీకు అంత కక్ష. డీఎస్సీపై చర్చకు సిద్ధమని నేను ఎన్నోసార్లు చెప్పా. నేను సిద్ధం.. నువ్వు సిద్ధమా? జగన్ రెడ్డి మాదిరిగా ఇతర దేశాలు, రాష్ట్రాలకు వెళ్లాలంటే మాకు కోర్టు అనుమతి అవసరం లేదు. నీతి, నిజాయతీతో బతికినవాళ్లం. జగన్ రెడ్డి పెట్టిన కేసులు దొంగ కేసులని ఏకంగా సుప్రీంకోర్టే తేల్చిసిన పరిస్థితి. జగన్ రెడ్డి జాగ్రత్తగా ఉండు.. మా ఉపాధ్యాయుల జోలికొస్తే.. దబిడి దిబిడే. ఎవరినీ వదిలిపెట్టేది లేదు. ఉపాధ్యాయులపై దాడికి రౌడీమూకలను పంపారు. మొన్నటివరకు మన పార్టీలో వంగి, వంగి ఉన్నారు. ఇప్పుడు అక్కడకు వెళి కాలరెగరేస్తున్నారు. వదిలిపెట్టను భయ్యా! అన్నీ చూస్తున్నా. ఉపాధ్యాయులపై కోడిగుడ్లు వేస్తారా? అసభ్యంగా మాట్లాడతారా? అసలు మీరెక్కడ చదివారు? ఎవరు చదివించారు? ఇదేనా ఇంట్లో మీ తల్లిదండ్రులు నేర్పించిన సంస్కృతి? ఇదేనా ఉపాధ్యాయులకు మీరిచ్చే గౌరవం. నేను వదిలిపెట్టను. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదు. రెడ్ బుక్ కు కట్టుబడి ఉన్నా. ప్రజలకు కూడా చెప్పా. వారి ఆశీస్సులతో 94శాతం స్థానాలు కైవసం చేసుకున్నాం. ఇక్కడున్న కార్యకర్తలకు ఒకటే చెబుతున్నా.. కష్టపడదాం, ప్రజలకు సేవచేద్దాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో 94శాతం కంటే ఎక్కువ గెలవాలి. ఈగో వద్దు, ప్రజల్లోఉందాం.

### పాదయాత్రలో నాతో నడిచిన వారిని గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటా

రాప్తాడులో స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల రవి గారి విగ్రహాలను ఆవిష్కరించే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ రోజు నా తమ్ముడు పరిటాల శ్రీరామ్ పుట్టిన రోజు. నా తమ్ముడు పుట్టినరోజు నాడు విగ్రహాలను ఆవిష్కరించడం నా అదృష్టంగా భావిస్తున్నా. శ్రీరామ్ కు ఉదయం లేచిన వెంటనే పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ మొదటి మెసేజ్ పెట్టింది నేనే. ఒక్కసారి నమ్మితే నేను వదిలిపెట్టను. ఆనాడు పాదయాత్రలో నాతో నడిచిన వారు, ఆనాడు ఎన్ని ఇబ్బందులు పెట్టినా మీరు నన్ను నడిపించారు. నా జీవితాంతం మిమ్మల్ని నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని చెప్పారు. తనకు ఘనస్వాగతం పలికిన రాప్తాడు ప్రజలకు ఈ సందర్భంగా మంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, మంత్రి ఎస్.సవిత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే, హిందూపురం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు ఎం.ఎస్ రాజు, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణి, దగ్గుపాటి వెంకట ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, హిందూపురం పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి రూపు రేఖలకు రేఖలు..!!




**తాడిపత్రి, సెప్టెంబర్ 22 సాయంత్రం (సీమ వార్త):**

తాడిపత్రి పట్టణ ప్రజల చిరకాల ఎదురుచూపులకు తెరపడింది. పట్టణాన్ని స్మార్ట్ సిటీ తరహాలో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం భారీ నిధులు మంజూరు చేసింది. తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలో రూ.39 కోట్ల వ్యయంతో చేపట్టనున్న హెచ్ఎయం (హైబ్రిడ్ అన్యుటీ మోడల్ ) ప్రాజెక్టుకు మంగళవారం శ్రీకారం చుట్టారు.రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలలో చేపట్టిన హెచ్ఎయం ప్రాజెక్టుల వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. అదే సమయంలో తాడిపత్రి పట్టణంలోని గాంధీ విగ్రహం సర్కిల్, వద్ది వెరైటీ హాల్ సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై తాడిపత్రి శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ.. “తాడిపత్రి పట్టణానికి రూ.39 కోట్ల నిధులు మంజూరు చేయడం ఎంతో సంతోషంగా ఉంది. కూటమి ప్రభుత్వం తాడిపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ఇప్పుడు ఆ లోటును భర్తీ చేస్తూ పట్టణంలోని ప్రతి వార్డులో, ప్రతి వీధిలో రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపడతాం” అని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా పట్టణంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలపై స్లాబ్ లు, ఆధునిక పార్కులలో ఓపెన్ జిమ్ లు, చిన్నపిల్లల ఆట వస్తువులు, గ్రీనరీ అభివృద్ధి, సెంట్రల్ మీడియన్ల సుందరీకరణ, ఎల్ఈడీ విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులను 6 నెలల్లో పూర్తి చేసేలా లక్ష్యం పెట్టుకున్నామని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడబోమని స్పష్టం చేశారు. 39 కోట్ల నిధుల మంజూరు పట్ల పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా రోడ్లు గుంతలమయంగా మారి ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఇప్పుడు రోడ్ల నిర్మాణం చేపట్టడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్లలో తాడిపత్రి అభివృద్ధికి నోచుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాకనే తాడిపత్రికి నిధుల వరద పారుతోందని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, డ్వాక్రా మహిళలు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్పీడ్ వర్క్‌తో ఇంటింటికి నాలా..!!



-మొదటిపేజీ తరువాయి

కేటాయించామని, ఇప్పటికే నగరవనం ప్రజలకు ఆహ్లాదాన్ని అందిస్తోందన్నారు. తిమ్మసముద్రం ఇండస్ట్రియల్ పార్కు నుంచి నూతిమడుగు వరకు రూ.40 కోట్లతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. వాల్మీకి సర్కిల్‌ను రాష్ట్రంలోనే ప్రత్యేకంగా కనిపించేలా సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. పట్టణ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులను ఒక్కొక్కటిగా కల్పిస్తున్నామని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. బీటీపీతో పాటు పేరూరు, పోలవరం, హంద్రీనీవా పనులు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిలిచిపోయాయని ఎమ్మెల్యే ఆరోపించారు. బీటీపీ విషయంలో వాస్తవాలు తెలుసుకోకుండా తనపై విమర్శలు చేయడం సరికాదన్నారు. బీటీపీ పనులు అనుకున్న సమయంలో పూర్తిచేసి రైతులకు నీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. డంప్‌యార్డు పనులు కూడా త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, కమీషనర్ నుంచి వచ్చిన తప్పు నివేదికల కారణంగా పనుల్లో జాప్యం జరిగిందన్నారు. డంప్‌యార్డు స్థలం ఆక్రమణకు గురైందేమోనన్న అనుమానంతో రీ-సర్వే చేయిస్తున్నట్లు చెప్పారు. కనకదాసు విగ్రహ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2019--24 మధ్య మంత్రిగా పనిచేసిన వారు కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్న దాఖలాలు లేవని ఎమ్మెల్యే విమర్శించారు. కళ్యాణదుర్గం ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని, పట్టణంలోనే సొంత ఇల్లు నిర్మించుకుని ప్రజలకు అందుబాటులో ఉంటానని అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు.

# రుచి కోసం తినే ఫుడ్ డేంజర్.







**పూర్వపు ఆహారపు అలవాట్లు ఆరోగ్యానికి ఎంతో మంచిది.**

**అందర్నీ ఆకర్షించిన ఫుడ్ స్టాల్... మునగ ఆకు బొకేలతో అతిథులకు స్వాగతం ఎ**

**గోరంట్లలో ఘనంగా 9వ జాతీయ పోషణ మాసోత్సవం**

**హాజరైన... సిడిపిఓ శాంతలక్ష్మి , డిప్యూటీ డివైఓ జాన్ రెడ్డప్ప, ఎంఈఓ గోపాల్, డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, ప్రిన్సిపాల్ భర్తవస్థలం.**

**గోరంట్ల, సెప్టెంబర్ 22: సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలోని ఐకెపి భవనంలో 9వ జాతీయ పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమతుల్య ఆహారం, పోషకాహారం, చిరుధాన్యాల వినియోగం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసిడిఎస్ సోమందేపల్లి ప్రాజెక్టు సీడీపీఓ శ్రీమతి డాక్టర్ శాంత లక్ష్మి, గోరంట్ల మండల డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ , ఎంఈఓ-1 శ్రీ జాన్ రెడ్డప్ప, ఎంఈఓ-2 శ్రీ గోపాల్, ఏపీఎం శ్రీ బాబ్జి, ఎస్‌వీపీ ఎం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ భక్తవత్సలం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో పిల్లలు, యువత ఎక్కువగా జంక్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఫుడ్, అధికంగా ఉప్పు, చక్కెర మరియు కొవ్వు పదార్థాలు కలిగిన ఆహారాల వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ఇటువంటి ఆహారాన్ని తరచుగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవడంతో పాటు భవిష్యత్తులో వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉందని వివరించారు. అందువల్ల పిల్లలు, గర్భిణీలు, బాలింతలు మరియు కుటుంబ సభ్యులు పోషక విలువలు కలిగిన సహజ ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రోటీన్ అధికంగా ఉండే ఆహార పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. పప్పులు, కాయధాన్యాలు, శనగలు, పెసలు, మినుములు, సోయా, పాలు, పెరుగు, గుడ్లు వంటి ఆహార పదార్థాలు శరీర నిర్మాణానికి, కండరాల అభివృద్ధికి మరియు పిల్లల ఎదుగుదలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా పిల్లలకు ప్రతిరోజూ వైవిధ్యమైన పోషకాహారం అందించాలని సూచించారు.

ఎంఈఓ-1 శ్రీ జాన్ రెడ్డప్ప మాట్లాడుతూ, మన పూర్వీకులు అనుసరించిన సాంప్రదాయ ఆహార విధానంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. పూర్వకాలంలో అందుబాటులో ఉన్న స్థానిక ధాన్యాలు, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలతో తయారు చేసిన ఆహారాన్ని తీసుకునేవారని, అలాంటి సంప్రదాయ వంటకాలను తిరిగి మన ఆహారంలో భాగం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. స్థానికంగా లభించే సహజ ఆహార పదార్థాలను ఉపయోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. గోరంట్ల మండల డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ, చిరుధాన్యాల ప్రాధాన్యతను వివరించారు. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, సామలు, అరికెలు వంటి చిరుధాన్యాలు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలని తెలిపారు. వీటిలో పీచు పదార్థాలు, ఖనిజాలు మరియు ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, కుటుంబ ఆహారంలో చిరుధాన్యాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆధునిక జీవనశైలిలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ ధాన్యాల వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్‌వీపీ ఎం కళాశాల ప్రిన్సిపల్ శ్రీ భక్తవత్సలం మాట్లాడుతూ, మన ఆహారంలో అధికంగా ఉపయోగిస్తున్న నాలుగు తెల్లటి పదార్థాలైన తెల్ల బియ్యం, చక్కెర, ఉప్పు, మైదా వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించాలని సూచించారు. వీటిని అధికంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని తెలిపారు. సహజమైన, తక్కువగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆహారపు అలవాట్లలో చిన్న మార్పులు కూడా ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని చెప్పారు. ఎంఈఓ-2 శ్రీ గోపాల్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో చిన్న వయసులోనే అధిక బరువు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు కనిపిస్తున్నాయని తెలిపారు. వీటికి అనారోగ్యకరమైన



ఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్, అధిక చక్కెర మరియు శారీరక శ్రమ తగ్గడం వంటి కారణాలు ఉండవచ్చని వివరించారు. అందువల్ల చిన్న వయసు నుంచే పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారం గురించి అవగాహన కల్పించాలని, ఏ ఆహారం తీసుకోవాలి, ఎంత పరిమాణంలో తీసుకోవాలి అనే విషయాలను తల్లిదండ్రులు పిల్లలకు తెలియజేయాలని సూచించారు. ఆహారాన్ని రుచికోసం మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అవగాహనతో తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా పోషకాహారానికి సంబంధించిన వివిధ ఆహార పదార్థాలు, ప్రాచీన వంటలు ,చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు తదితరాలను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమం ద్వారా “ఆరోగ్యకరమైన కుటుంబం -- పోషకాహారంతో కూడిన సమాజం” అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని జణూా అంగన్వాడి కార్యకర్తల కు తెలియజేశారు. ప్రతి కుటుంబం సమతుల్య ఆహారాన్ని అలవాటు చేసుకుని, జంక్ ఫుడ్ మరియు అధిక చక్కెర, ఉప్పు, మైదా వంటి పదార్థాల వినియోగాన్ని తగ్గించి, స్థానికంగా లభించే పోషక విలువలున్న ఆహార పదార్థాలు మరియు చిరుధాన్యాలను ఆహారంలో భాగం చేసుకోవాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు సూచించారు.

కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు నాగరాణి ,శంకరమ్మ ,మంజుల అంగన్వాడీ కార్యకర్తలు, సోమందేపల్లి ప్రాజెక్ట్ యూనియన్ లీడర్ శ్రీదేవి,

మహిళలు, పాల్గొన్నారు.

## సగం రేట్ కే.. గడ్డి కటింగ్ మిషన్లు.

**వ్యవసాయానికి సాయంగా.. 50% సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు.**

**టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్ చేతులమీదుగా రైతులకు అందజేత.**



**గోరంట్ల సెప్టెంబర్ 22 సీమ వార్త సాయంత్రం.** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే 50% రాయితీ మీద గడ్డి కత్తిరించు యంత్రాలు(చాప్ కటర్) గోరంట్ల మండలానికి 18 యంత్రాలు మంజూరు కాగా మంగళవారం వాటిని టీడీపీ గోరంట్ల మండల కన్వీనర్ గుత్తా బాలక్రిష్ణ చౌదరి ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్,జనరల్ సెక్రెటరీ క్రిష్ణమూర్తి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్,సింగిల్ విండో చైర్మన్ +.రమణ,మల్లి కార్జున,రవి మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## పితాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ

-మొదటిపేజీ తరువాయి

గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకుని, ఏకాదశి వ్రతాచరణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి కేటాయించిన రూ.90 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన హాలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం యు.కొత్తపల్లి మండలంలో రూ.9.59 కోట్లతో పునరుద్ధరించిన నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించి, 52 ఆవాసాలలోని సుమారు 97 వేల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. కొండేవారంలో ఇంటింటి కుళాయి కనెక్షన్లను స్వయంగా పరిశీలించారు. ఆర్ఆర్ బీహెచ్ఆర్ మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్, స్వయం సహాయక సంఘాలకు రూ.120 కోట్ల రుణాల చెక్కులు, లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ ఇళ్ల పట్టాలు, మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, పదో తరగతి ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు.

సీమ వార్త సాయంకాలం
మంగళవారం 22
సెప్టెంబర్ 2026

# వాల్మీకి వరసిద్ధి వినాయకునికి ఘనంగా విశేష పూజలు





**మడకశిర సెప్టెంబర్ 22 సీమ వార్త సాయంకాలం** పట్టణంలోని వాల్మీకి సర్కిల్‌లో వాల్మీకి వరసిద్ధి వినాయక సేవా సంఘం ఆహ్వానం మేరకు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని స్వామివారికి మంగళఎ రం విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మడక శిర నియోజకవర్గం సమన్వయ కర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీఈసీ సభ్యులు వై.టి. ప్రభాకర్ రెడ్డి , రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వై.సీ. గోవర్ధన్ రెడ్డి పాల్గొని వాల్మీకి వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, మడకశిర నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృ ద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం భక్తుల తో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి, మండల కన్వీనర్ శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓం కుమార్, రాష్ట్ర పంచాయ తీరాజ్ వింగ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర పంచాయ తీరాజ్ వింగ్ సంయుక్త కార్యదర్శి జయరామ్ యాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంఠపురం తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నాగరాజ్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నరసింహ, మండల పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షులు నరేష్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ధను, పట్టణ ప్రచార విభాగం అధ్యక్షులు రఘునందన్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ రెడ్డి గౌడనాహళ్లి మాజీ సర్పంచ్ హనుమంతే గౌడ్, బుల్లాస ముద్రం పంచాయతీ అధ్యక్షులు రంగస్వామి, మాజీ ఎంపిటీసీ మాలేరంగప్ప పట్టణ వాల్మీకి సంఘం అధ్యక్షులు వాల్మీకి మోహన్ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు కుళ్లాయప్ప, ఓబులేశు, మాదవరాజు, నాగరాజు, రాధాకృష్ణ.కదిరి నరసిం హులు పట్టణ సీనియర్ నాయకులు సూరంగాల నాగరాజు, చంద్ర నరసింహప్ప సుధా అన్వేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు వాల్మీకి వరసిద్ధి వినాయక సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇంట్లో పాత్రలు, బయట నీటి తొట్టిలు శుభ్రంగా ఉంచాలి.

...బొమ్మన హల్ మండల ఉంతకల్లులో....ఆయుష్మాన్ ఆరోగ్యపై అవగాహన.



**బొమ్మన హల్ సెప్టెంబర్ 22 (సీమవార్త) సాయంత్రం** ఉంతకల్లు గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. “మన ఆరోగ్యం--మన రక్షణ, పరిసరాల పరిశుభ్రత--మన అందరి బాధ్యత” అనే నినాదంతో విద్యార్థులకు పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. డే బై డే భాగంగా ప్రతి ఒక్కరూ ఇంట్లో పాత్రను తొట్టెల్లో నీళ్లను శుభ్రంగా కడిగి నీళ్లను పారబోసి పాత్రలను ఎండబెట్టి ఉంచుకోవాలని సూచించాము అందువలన దోమలు ఉత్పత్తి చెందకుండా జాగ్రత్త పడవచ్చని సూచించడం జరిగింది పట్టిన పాత్రను పైన మూతలు పెట్టుకోవాలి సూచించడం జరిగింది ఇంటి పక్కలో డ్రైనేజీలు మరొక నీళ్లు లేకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రనారాయణ గోపాలు ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన్ సర్మస్ బి కార్యకర్తలు లక్ష్మీదేవి వన్నూరమ్మ విద్యార్థులు పాల్గొన్నారు జరిగింది

## జామియా మసీదు మాజీ ముతవల్లి రియాజ్ మృతికి సంతాపం



**మడకశిర సెప్టెంబర్ 22 సీమ వార్త సాయంకాలం** పట్టణంలోని జామియా మసీదు మాజీ ముతవల్లి రియాజ్ మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా మడకశిర నియోజకవర్గం సమన్వయ కర్త ఎస్.ఎల్. ఈరలక్కప్ప, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వై.సి. గోవర్ధన్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని వ్యక్తం చేశారు. రియాజ్ అందించిన సేవలను వారు స్మరించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు .వీరితో పాటు రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రామిరెడ్డి మండల కన్వీనర్ శ్రీరాములు, పట్టణ కన్వీనర్ ఓం కుమార్, రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహ మూర్తి, రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం సంయుక్త కార్యదర్శి జయరామ్ యాదవ్, రాష్ట్ర మైనారిటీ వింగ్ కార్యదర్శి ఆస్సర్ ఖాన్, మాజీ కోర్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు గౌడ్, నియోజకవర్గం మున్సిపల్ వింగ్ అధ్యక్షులు హారుణ్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి ,పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, రెడ్డి పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు ధను, పట్టణ ప్రచార విభాగం అధ్యక్షులు రఘునందన్, పట్టణ కార్యదర్శి అక్కంపల్లి నాగభూషణ రెడ్డి, బుల్లాసముద్రం పంచాయతీ అధ్యక్షులు రంగస్వామి, మైనార్టీ నాయకులు బాబా మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోరంట్ల ప్రజల తాగునీటికై... 6 కొత్త బోర్లు మంజూరు.

ఎంపీడీవో ఆఫీస్ వద్ద... బోరు బావి తవ్వకాలు ప్రారంభం.
పాల్గొన్న....మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి



**గోరంట్ల సెప్టెంబర్ 22 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల పట్టణంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నందువలన 6 నూతన బోర్లు మంజూరు అయ్యాయి. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం లో గుత్తా బాలకృష్ణ చౌదరి టీడీపీ మండల కన్వీనర్ ఆధ్వర్యంలో కొత్త మొదటి బోర్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, టీడీపీ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్,పాలసముద్రం, వానవోలు సింగల్ విండో అధ్యక్షులు బెల్లల చెరువు చంద్ర, పాయల రమణ,గోరంట్ల టౌన్ 6 మ్యాన్ కమిటీ సభ్యులు,నిమ్మల శ్రీధర్ కూరమాల జయరాం,షేక్ అజముతుల్లా,బీజేపీ జనసేన మండల అధ్యక్షులు లక్మినారాయణ,సంతోష్,మేదర శ్రీనివాసులు,కురబ మల్లిఖార్జున, కురబ మహేంద్ర,గంగిరెడ్డి, గాజుల రమేష్,పంచాయతీ సిబ్బంది ఆదినారాయణ, పాల్గొన్నారు...

## విఆర్ఏ లకు మద్దతుగా మాలమహానాడు నాయకులు.



**పెనుకొండ సెప్టెంబర్ 22 సీమవార్త సాయంకాలం.** ఈ నెల 16 నుండి తమ డిమాండ్ల సాధన కోసం ఎమ్మార్వో కార్యాలయం ముందు వీఆర్ఏలు చేపట్టిన నిరసన కార్యక్రమానికి మంగళవారం మద్దతు పలికిన మాల మహానాడు, ఎమ్మార్పీఎస్ నాయకులు ,జిల్లా మానవ హక్కుల పరిరక్షణ సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఎం ఎన్ మూర్తి మరియు ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల కన్వీనర్ కోనాపురం పెద్దన్న ,మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నాగేంద్ర జాయింట్ చైర్మన్ కురుగుంట గోవిందు మొదలగు వారు సంఘీభావం తెలిపి వారిన్యాయమైన డిమాండ్లకు ప్రభుత్వం వెంటనే స్పందించాలన్నారు. లేనిపక్షములో మా కులసంఘాలతో ఉద్యమాన్ని తీవ్రతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు. శిబిరంలో ఉన్న వీఆర్ఏలు 24 మంది టి నరసప్ప అధ్యక్షులు అంజనప్ప సుబ్బరాయుడు, పుల్లన్న, రాధమ్మ,చెన్నకేశవులు,రాష్ట్ర వీఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటీ పెనుకొండ మండలఅధ్యక్షులు నరసన్న మాట్లాడుతూ ఏడు రోజులుగా మా డిమాండ్లపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వం స్పందించ లేదని స్పందించే వరకు ఈ నిరసన కొనసాగుతుందని తెలియజేయడమైనది,

## ఎమ్మెల్సీ రమాదేవిని అభినందించిన... సొంత కుల ఆత్మీయులు.

అనంత లో రమాదేవిని కలిసిన.. గోరంట్ల వడ్డెర సంఘ నేతలు.



**గోరంట్ల సెప్టెంబర్ 22 సీమ వార్త సాయంత్రం.** నూతనంగా ఎన్నికైనటువంటి దళవాయి రమాదేవి ఎమ్మెల్సీ గారిని అనంతపురం మెట్ట గోవింద్ రెడ్డి ఫంక్షన్ హాల్ నందు వడ్డెర్ల ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమం దిగ్విజయంగా జరగడం అయినది ఈ కార్యక్రమంలో గోరంట్ల వడ్డెర్ల సంఘం నాయకులు గౌని వారిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు వై రవి మోహన్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అమర్నాథ్ కమ్మలవాండ్లపల్లి రఘునాథ్ హనుమన్న సిరాగంవాండ్ల పల్లి రామాంజి శీనపల్లి గోవిందు రమణ రమేష్ కలిసి అభినందనలు తెలియజేయడమైనది వడ్డర్ల స్థితిగతులపై జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో వడ్డెర్ల ఎస్టీ సాధనకు చేర్చాలని ప్రతి ఒకరు కృషి చేయాలని ఎమ్మెల్సీ కి తెలియజేయడమైనది అదేవిధంగా స్థానిక సంస్థల్లో వడ్డర్లకు తగిరా స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఏడవ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక సమ్మె



**బొమ్మన హల్ సెప్టెంబర్ 22:సీమ వార్త సాయంత్రం.** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం ఏడవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వీఆర్ఏలు తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.వీఆర్ఏలను పర్మినెంట్ చేసి పే స్కేల్ అమలు చేయాలని, తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల అధ్యక్షుడు మారుతి, రామకృష్ణ, రవి, అరుణ, మారన్న, మారెప్ప, పోతరాజు, ఆంజనేయులు, వన్నూరు స్వామి, నాగరాజు, నాగేంద్ర, చంద్రహాస్ తదితర వీఆర్ఏలు పాల్గొన్నారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.

## పుట్టపర్తిలో మంత్రి నారా లోకేష్ గారికి ఘన స్వాగతం.



**మడకశిర సెప్టెంబర్ 22 సీమ వార్త సాయంకాలం** రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు మంగళవారం స్వాగతం పలికిన ఎంపీ బీకే పార్థసారథి, మంత్రి ఎస్.సవిత, జిల్లా పార్టీ అధ్యక్షులు,మడకశిర శాసనసభ్యులు టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్ రాజు , పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణి, దగ్గుపాటి వెంకట ప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, టీడీపీ నేతలు ఆలం నర్సానాయుడు, కేశవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మంగళవారం సత్యసాయి జిల్లా, రాప్తాడు నియోజకవర్గంలో మంత్రి లోకేష్ పర్యటన లో భాగంగా రాప్తాడులో స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాలను ఆవిష్కరించిన మంత్రి లోకేష్ . అనంతరం రాప్తాడు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమస్వయ సమావేశంలో పాల్గొన మంత్రి లోకేష్ .

## సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన కొనసాగిస్తాం



**మడకశిర సెప్టెంబర్ 22 సీమ వార్త సాయంకాలం** వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా ఆందోళన కార్యక్రమం చేపడతామని యూనియన్ నాయకులు బాలకృష్ణ, నాగరాజు తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులుగా తమ సమస్యల కోసం ఆందోళన కార్యక్రమం చేపడుతున్న ప్రభుత్వము ఇలాంటి చర్యలు తీసుకోలేదని దీంతో ప్రతిరోజు ఓ కార్యక్రమాలు చేపడుతున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. మంగళవారం ఆర్డిఓ నాగ ప్రసన్నలక్ష్మికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేయడం జరుగుతుందన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881